# లలితాంబికా మంగళహారతి

శ్రీలలితా శివజ్యోతి సర్వకామదా
శ్రీగిరి నిలయా గిరామయా సర్వమంగళా ||శ్రీలలితా||

జగముల చిరునగవుల పరిపాలించే జననీ
అనయము మము కనికరముగ గాపాడే జననీ ||జగముల||

మనసే నీ వశమై స్మరణే జీవనమై ||2||

మాయని వరమీయవే పరమేశ్వరీ మంగళ దాయకీ ||శ్రీలలితా||

అందరికన్నా చక్కని తల్లికి సూర్యహారతీ
ఆందాలేలే చల్లని తల్లికి చంద్రహారతీ ||అందరికన్నా||

రవ్వల తళుకులు కళకళ జ్యోతుల కర్పూర హారతీ ||2||

సకల నిగమ వినుత చరణ శాశ్వత మంగళ హారతి ||శ్రీలలితా||

Keywords: lalitAmbikA mangaLahArati, lalitA mangaLahArati, SrI lalitA Siva jyOti sarvakAmadA, SrIlalitA SivajyOti SarvakAmadA